క్లుప్తంగా

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని కడప ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్ క్రీడాంశాలకు సంబంధించిన వేసవి శిక్షణ శిబిరం బుధవారం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి యదుభూషణ్‌రెడ్డి, సహాయ కార్యదర్శి డా. వి. బ్రహ్మయ్య, కోశాధికారి వీరభద్రయ్యలు ప్రారంభించారు.

చంద్రబాబు బీసీ, మైనార్టీల ద్రోహి



మాట్లాడుతున్న నూర్ బాష్ దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ ఓ. రసూల్

కడప కార్పొరేషన్: బీసీ, మైనార్టీల ద్రోహి చంద్రబాబు అని నూర్ బాష్ దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ ఓ. రసూల్ అన్నారు. బుధవారం ఆలంఖాన్‌పల్లెలోని తమ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారం కల్పించిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. 136 కులాలుగా ఉన్న బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, 56 మంది చైర్మన్లు, 672 డైరెక్టర్లను నియమించారన్నారు. రాజ్యసభలో బీసీలకు ఎక్కువ స్థానాలు కల్పించి బీసీల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో 5 మందికి ఉప ముఖ్య మంత్రులను చేసిన ఘనత జగనన్నదన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని కత్తి, సుత్తి, కత్తెర ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. చంద్రబాబు లాంటి వారికి ఓటు అనే ఆయుధంతో బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా, జిల్లా అధ్యక్షులు పెద్దన్న, కుళాయిప్ప, మహబూబ్ బాషా, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్ సుభాన్, మహిళా అధ్యక్షురాలు రజియా బేగం పాల్గొన్నారు.

'లెక్క' పక్కాగా ఉండాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి రూ. 40 లక్షలు
- ఎంపీ అభ్యర్థి రూ. 90 లక్షలకు మించరాదు

కడప కోటిరెడ్డిసర్కిల్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఇప్పటికే ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. అభ్యర్థులు ఎన్నికల్లో రోజువారి చేసే ఖర్చులకు లెక్క పక్కాగా ఉండాలని ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. దీంతో అభ్యర్థులు ప్రతిరోజు చేసిన ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి తెలియజేయాల్సి ఉంటుంది. ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రూ.40 లక్షలు, ఎంపీ అభ్యర్థి రూ. 90 లక్షలకు మించి ఖర్చు చేయరాదని స్పష్టం చేశారు. ఒకవేళ అదనంగా ఖర్చు చేస్తే ఎన్నికల సంఘం వేటు వేసే అవకాశం ఉంది. దీంతో ఎన్నికల్లో చేసే రోజువారి ఖర్చుల వివరాలపై ఎన్నికల పరిశీలకులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గత నెల 18 నుంచి ఎన్నికల నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి ఎన్నికలు ముగింపు వరకు ఎన్నికల కోసం ఖర్చు చేసే వివరాలను రోజువారీగా లెక్క చెప్పాల్సి ఉంటుంది.

మద్యం అక్రమ రవాణాపై ఫిర్యాదు చేయండి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : జిల్లాలో మద్యం అక్రమ రవాణాకు సంబంధించి కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోపాల్ తెలిపారు. బుధవారం నగరంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎక్కడైనా బెల్టు షాపులు ఉన్నా, అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా, ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బంది దురుసుగా ప్రవర్తించినా 08562-244179 నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

కార్మికులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కడప అర్బన్: కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ నాయక్ పేర్కొన్నారు. జిల్లా న్యాయసేవాధికారసంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, కార్మిక శాఖ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం 'మే'డే దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకృతినగర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. మనోహర్‌లు మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనాల చట్టం, ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్, ఇతర నిబంధన చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

కడప కార్పొరేషన్: పేదలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక 44,45 డివిజన్లలోని బాలాజీ నగర్‌లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి స్థానిక నాయకులు, ప్రజల నుంచి ఘనస్వాగతం లభించింది. క్రేన్ ద్వారా గజమాలలు వేసి వారికి ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చంద్రబాబును నమ్మి ఓటేస్తే ఇప్పుడు వస్తున్న ఏ పథకాలు అందవని హెచ్చరించారు. ప్రజలు రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 44,45 డివిజన్ల ఇన్‌చార్జులు రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, శ్రీహరి డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, ఐస్‌క్రీం రవి పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి ఓటేయద్దు – మేయర్

చంద్రబాబును నమ్మి ఓటేస్తే మోసపోక తప్పదని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కె. సురేష్ బాబు అన్నారు. బుధవారం సాయంత్రం 3వ డివిజన్‌లోని శ్రీరామ్ నగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు అమలు చేయలేని హామీలిస్తున్నారని, వైఎస్ జగన్ చేయగలిగేవి మాత్రమే చెప్తున్నారని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. సుదర్శన్‌రెడ్డి, ఏ. బాలక్రిష్ణారెడ్డి, ఆర్‌వీ రమణ పాల్గొన్నారు.

20వ డివిజన్‌లో....

నగరంలోని 20వ డివిజన్‌లో కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీహెచ్‌బీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని, తద్వారా జగనన్నను మరోసారి సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కడప నగరం 3వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్ బాబు

12వ డివిజన్‌లో....

కడప నగరంలోని 12 వ డివిజన్‌లోని చిన్నచౌకు, ఫక్కీరుపల్లె ప్రాంతాల్లో కార్పొరేటర్ సానపురెడ్డి శివకోటిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజద్‌బాషాకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల అమూల్యమైన ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె. సుధాకర్‌రెడ్డి(కేసీఆర్) పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో....

స్థానిక 11వ డివిజన్‌లోని ఎంజేకుంట ప్రాంతంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ హరీంద్రనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తోటక్రిష్ణ, శ్రీరాములు, రామక్రిష్ణ, స్వర్ణకుమారి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.



12వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సానపురెడ్డి శివకోటిరెడ్డి



20వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ వై. మాధవి, ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి



11వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మెన్ హరీంద్రనాథ్



గంగనపల్లె ఎస్టీ కాలనీలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి

ప్రచారం.. ముమ్మరం

పెండ్లిమర్రి: అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేసి మేలు చేసేవారికే ఓటు వేయాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, అల్లుడు డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డిలు కోరారు. బుధవారం గంగనపల్లె గ్రామ పంచాయితీలోని గంగనపల్లె, గంగనపల్లె హరిజనవాడ, మల్లాయపల్లె, యార్లపాడు, రాచవారిపల్లె, పెనలవాండ్లపల్లె, వండ్లవాండ్లపల్లె, ఎస్టీ కాలనీలలో వారు ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

– ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ జి.అనిల్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, పొలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ సురేఖ ,ఎంపీటీసీ వెంకటరత్నమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు రాజగోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కొండారెడ్డి, పట్టాభిరెడ్డి, సుబ్బరాయుడు, షేమిహుల్లా, రంగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి

చెన్నూరు : అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి సతీమణి పోచంరెడ్డి అరుణమ్మ అన్నారు. బుధవారం ఆమె తన కోడలు నవ్యతేజతో కలసి చెన్నూరులోని నాగలకట్టవీధి, చంద్రశేఖర్ రెడ్డి వీధి, భవానీనగర్, వనం వీధి, శ్రీరామ్ నగర్ లలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా మండలంలోని రాచినాయపల్లెలో టీటీడీ బోర్డు మెంబర్ మా సీమ బాబు, మాజీ మండల అధ్యక్షులు ముదిరెడ్డి శివరామిరెడ్డి, సర్పంచ్ నారాయణరెడ్డిలు ఇతర నాయకులు ప్రచారం చేశారు.

– కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ దిలీప్ రెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, రామ సుబ్బారెడ్డి, ఆర్ఎస్ఆర్, ముదిరెడ్డి సుబ్బా రెడ్డి, శ్రీలక్ష్మి, మోహన్ రెడ్డి, సిద్ధవటం హరి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, జేఏసీ కన్వీనర్లు నిరంజన్ రెడ్డి, శ్రీనివాసులు, మెడికల్ రవి రెడ్డి, గుమ్మల సాయికుమార్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగార్జున, శ్రీనివాసులురెడ్డి, టీఎస్ చంద్రారెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, అన్వర్ బాష, మునీర్ అహ్మద్, జుమన్, అబ్దుల్ రబ్, వారిష్ పాల్గొన్నారు.



చెన్నూరులో ప్రచారం నిర్వహిస్తున్న పోచంరెడ్డి అరుణమ్మ

కమలాపురంలో...



కమలాపురంలో ప్రచారం చేస్తున్న డాక్టర్ నూరీ పర్వీన్

కమలాపురం: మీ ప్రాంత అభివృద్ధికి, మీ కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలు అలాగే కొనసాగాలంటే జగనన్నకు ఓటేయాలని డాక్టర్ నూరీ పర్వీన్ ప్రజలను కోరారు. బుధవారం కమలాపురం పట్టణంలోని బీడీ కాలనీ, సొసైటీ కాలనీ తదితర కాలనీల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, వంశీధర్ రెడ్డి, మహ్మద్ సాదిక్, జిలానీ బాషా, ఇర్ఫాన్, గౌస్ మున్నా, నిఖిల్‌రెడ్డి, మోనార్క్, నూర్, జాఫర్, సుధాకర్, మూస్, గఫార్, శివ క్రిష్ణారెడ్డి, హాజిమా, సరోజ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

వల్లూరు: జగనన్న మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమంతో బాటు అభివృద్ధి సాధ్యమవుతుందని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఓటర్లను కోరారు. వల్లూరు మండలంలోని పైడికాలువ గ్రామ పంచాయతీ పరిధిలోని పైడికాలువ, సీతోరుపల్లె, జంగంపల్లె గ్రామాల్లో రాష్ట్ర పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి బుధవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు. అందరికీ మేలు చేసే జగనన్నను రెండవ సారి సీఎం అయ్యేలా పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, పార్టీ నేతలు ఓవీ సుబ్బారెడ్డి, గంగిరెడ్డి, నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, కార్తీక్ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకట సుబ్బయ్య, క్రిష్ణయ్య, రెడ్డెయ్య, సర్పంచ్ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



పైడికాలువ ప్రచారంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ రెడ్డి, ఆర్‌టీసీ చైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

నిష్పక్షపాత ఎన్నికలే ప్రజాస్వామ్యానికి ఊపిరి

అరసం వైఎస్సార్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఈశ్వర్‌రెడ్డి

కడప కల్చరల్ : ప్రజాస్వామ్య మనుగడకు నిష్పక్షపాత ఎన్నికలే ఊపిరి అని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు, వైఎస్సార్ జిల్లా అరసం అధ్యక్షుడు ఆచార్య ఎన్.ఈశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గ్రాండ్ ఇన్ సమావేశ మందిరంలో అభ్యుదయ రచయితల సంఘం, ఇంటాక్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఎన్నికల భారతం' కవితా సంపుటి పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఎన్నికలు జరగనున్న చారిత్రక సందర్భంలో అరసం ప్రజా చైతన్య కార్యక్రమాలను భుజానికి ఎత్తుకోవడం సామాజిక బాధ్యతను తీసుకున్నట్టుగా భావిస్తున్నామన్నారు. ఈ కవితా సంపుటి తప్పక ఓటర్లను మేల్కొల్పుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇంటాక్ కడప జిల్లా కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రలోభాలకు అతీతంగా జరగాలని, ఓటుకు అమ్ముడు పోతే మనకు గొర్రెలకు పెద్ద తేడా లేకుండా పోతుందని అన్నారు. సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ అరసం ప్రజాపక్షం వహించి రచనలు చేయడం ఒక బాధ్యతగల అంశంగా పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాల స్థితిగతుల గురించి విశ్రాంత అధ్యాపకులు జోజిరెడ్డి ప్రస్తావించారు. అరసం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు మాట్లాడుతూ అరసం దేశంలో జరిగే ప్రతి ప్రజాస్వామిక సంఘటనను గమనిస్తోందని, ప్రజాపక్షం వహించి వాటికి అక్షర రూపం ఇస్తుందన్నారు. అందుకు ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం, మణిపూర్‌లో జరిగిన అణచివేత వంటి విషయాలను ఉదహరించారు. డాక్టర్ గునిశెట్టి శ్రీనివాసులు , షేక్ హమీద్ ఫిరా, డాక్టర్ రంగనాథరెడ్డి, న్యాయవాది భారవి, కొండూరు జనార్దన్‌రాజు, చిట్టిబాబు, తాహిన్ వర్మ, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల భారతం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

108 వాహనంలో ప్రసవం

కమలాపురం : కమలాపురం మండల పరిధిలోని నసంతపురం గ్రామానికి చెందిన గొడ్డేటి విశ్వరూప అనే మహిళ 108 వాహనంలోనే ప్రసవించింది. మంగళవారం రాత్రి విశ్వరూపకు పురిటి నొప్పులు రావడంతో 108కు కాల్ చేశారు. ఎర్రగుంట్ల 108 వాహనం ద్వారా కమలాపురం సీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆమెకు నొప్పులు అధికం అయ్యాయి. దీంతో 108 సిబ్బంది ప్రణతి, బ్రహ్మయ్య వాహనంలోనే ప్రసవం చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. కాగా ఆమె ఇది రెండో కాన్పు కాగా కుటుంబ సభ్యులు సీఎం జగనన్నకు, 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



వైఎస్సార్‌సీపీతోనే దళిత వర్గాల అభ్యున్నతి

– వైఎస్సార్ సీపీకి మద్దతు తెలిపిన దళిత సంఘాల ఐక్యవేదిక

కడప రూరల్ : ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోనే దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల సంక్షేమం సాధ్యపడిందని దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జి.స్వామినాథం తెలిపారు. ఆయన వైఎస్సార్ సీపీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలు అభివృద్ధి పథంలో పయనించాయన్నారు. తద్వారా అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. ప్రధానంగా దళిత వర్గాలకు ఎన్నడూ లేని విధంగా మేలు జరిగిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపొందితే రాష్ట్రం మరింతగా ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేశు, ఎస్సీ సెల్ నాయకులు పైడికాల్వ సుబ్బయ్య, దళితనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె.సుబ్బరాయుడు, దళిత నేతలు జీవీ రమణ, టి.యల్లయ్య, ఎస్.సుబ్బరాయుడు, చిన్న సుబ్బయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

చింతకొమ్మదిన్నె : మండలంలోని గూడవాండ్లపల్లె గ్రామంలో 50 కుటుంబాల సభ్యులు బుధవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో బి. భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, జేఏసీ చైర్మన్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్ రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, గూడ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

షర్మిలకు ఓటేస్తే బీజేపీకి వేసినట్లే

– వైఎస్సార్‌సీపీ నాయకుడు నజీర్ అహ్మద్

కడప కార్పొరేషన్ : పీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నేత నజీర్ అహ్మద్ అన్నారు. బుధవారం ఇక్కడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి వర్ధంతి సభలో బీజేపీ నేత ఆదినారాయణరెడ్డి, టీడీపీ నేత బీటెక్ రవిలు షర్మిల కడప ఎంపీగా పోటీ చేస్తే మద్దతు ఇస్తామని చెప్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీజేపీని గెలిపించడానికి కాంగ్రెస్ తరుపున డమ్మీ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నారని ఆరోపించారు. రాజంపేట పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ఏఐసీసీ, సీడబ్ల్యూసీ ప్రకటించాయని, ఈ మేరకు తాను అక్కడ ప్రచారం మొదలు పెట్టి నామినేషన్ కూడా వేశానన్నారు. ఆఖరి రోజు ఈ జిల్లాకుగానీ, రాష్ట్రానికిగానీ సంబంధం లేని కొత్త వ్యక్తిని తీసుకొచ్చి బీ ఫారం ఇచ్చారన్నారు. బీజేపీ రాజంపేట పార్లమెంటు అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డితో షర్మిలకు లోపాయికారీ ఒప్పందం జరిగిందని ఆరోపించారు. జమ్మలమడుగులో ఆదినారాయణరెడ్డి పోటీ చేసే చోట బీజేపీకి చెందిన బ్రహ్మానందరెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకొని కాంగ్రెస్ టికెట్ ఇచ్చారన్నారు. పులివెందులలో టీడీపీ అభ్యర్థి బీటెక్ రవితో లోపాయికారీ ఒప్పందం చేసుకొని ఏమీ తెలియని ఓ యువకుడికి టికెట్ ఇచ్చారని తెలిపారు. మైనార్టీ నేత షఫీ మాట్లాడుతూ అన్నదమ్ములుగా కలిసి ఉన్న తెలుగువారిని విడగొట్టిన కాంగ్రెస్ రాష్ట్రంలో బతికే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయక్, నగర అధ్యక్షుడు కె. వెంకటరమణ, మైనార్టీ నగర అధ్యక్షుడు పవర్ అల్తాఫ్, అన్సర్ బాషా, పస్తం అంజి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నజీర్ అహ్మద్

హౌసింగ్‌బోర్డ్ కాలనీలో చోరీ

కడప అర్బన్: కడప నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం వుంటున్న సరోజారెడ్డి అనే మహిళ గత నెల 27న లక్కిరెడ్డిపల్లెకు వెళ్లింది. మళ్లీ బుధవారం ఉదయం 7:30 గంటలకు తమ ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటిలో దొంగలు పడ్డారని తెలుసుకుంది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన ఇంటిలోని బీరువాలో దాచి వుంచిన 130 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లారని బాధితురాలు తెలియజేసింది. ఈ సంఘటనపై కడప వన్‌టౌన్ ఎస్ఐ రంగస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

టెండర్ దరఖాస్తుల ఆహ్వానం

కడప అర్బన్: ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ కడప నగరంలోని ఉమేష్ చంద్ర కళ్యాణమండపంలో ఫంక్షన్ డెకరేటర్స్ నుంచి రహస్య టెండర్స్‌ను ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు ఆహ్వానించారు. ఈ టెండర్స్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలోని గార్డు రూములో రహస్య టెండర్ సీల్డ్ కవర్స్‌తో బాక్స్‌లో వేయాలి. ఈ టెండర్స్‌లో డెకరేషన్ కాంట్రాక్టర్స్ కనబరిచిన మొత్తం కళ్యాణ మండపం కమిటీ మెంబర్స్ అంగీకరించాలి. అలా కాని పక్షంలో సదరు టెండర్స్ రద్దు చేసి ఈనెల 7న జిల్లా పోలీస్ కార్యాలయంలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నారు.

ఘనంగా మే డే

కడప కార్పొరేషన్: ఉద్యోగ, కార్మిక హక్కుల పరిరక్షణకు పాటుపడేందుకు ముందడుగు వేయాలని ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి రామలింగారెడ్డి కోరారు. మే డేను పురస్కరించుకుని కడప విద్యుత్ భవన్‌లో జెండా ఎగురవేశారు. కడప నగరంలోని పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే నిర్వహించారు. ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో, టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే నిర్వహించారు.